ఊహా నగరిలో

# ప్రముఖులు

వడ్లపట్ల దయానందం

అవకాశాన్ని స్వార్థానికి సద్వినియోగం చేసు కోవడం విజ్ఞతన్నది, ఆ పురప్రముఖా గ్రణి గాఢ విశ్వాసం

''లక్ష్మమ్మ కాఫీ హొటేలు వంతెన'' పిట్ట గోడమీద వాటంగా కూచుని వొడుపుగా ఆలో చించడానికి ఆయన కాయనే సాటి

పంటకాలవమీది పిల్ల అలలులా మదిలో మెదిలే భావనా తరంగాలకి. సదరు కాలవ మీదనుంచి లేచివచ్చే చల్లని పిల్లవాయువులు మెరుగులు పెడుతూంటాయ్.. .హమేషా వ్రేళ్ళ మధ్యా.. కభీకభీ పెదవుల మధ్య నవ్వుతూ పొగలు క్రక్కే హైక్లాసు సిగరెట్టు ఆయన ముఖ్యాభరణం

కేవలం ''మూవింగ్ బ్యూటీస్'' కోసరమే ఆయనా పిట్ట గోడమీద బీటు వేస్తాడన్న కాలేజీ కుర్రకారు (అసలు స్వతహాగా ఈ కాలేజీ కుర్ర కారుమీద ఆయన కంత మంచి అభిప్రాయం లేదులెండి) అభి యోగానికి సాక్ష్యం ఆయన అంతరాత్మ మినహా మరొహటి లభించదను కోవడం ఫక్తు ఆయన తరఫున వకాల్తా పుచ్చుకున్న ట్లవుతుందేమో?

వార్డు ఎన్నిక లవగానే ఇట్టే పురపాలక సంఘాధ్యక్షుడయిపోవడం, మాటిచ్చినప్రకారం ప్రతి పక్షుల మురాలో ఒకరికి ఉపాధ్యక్ష పదవి ఇచ్చేసి ఉదాత్తుడనిపించు కోవడం గతానికి సంబంధించిన విషయాలు.

అసలు—పదహారణాల (ఒక బేడ పెచ్చు వేసినా బేసబబుకాదు) జాతీయవాదులలో పరా కాష్ఠనందుకున్న విద్వేషాలే-ఆయన స్వతంత్ర రధచక్రానికి అడ్డులేకుండా చేసి పారేశాయ్ అన్నది యధార్థం 'జగన్నాథ రధచక్రాల్' అన్నంత ఘాటుగా కదిలిపోతున్నయ్, ఆయన స్వతంత్ర రధచక్రాల్

అలా అని బొత్తిగా ఆయనొక్కడే అని కాదు. ఆయనకి. ''అనధికార పూర్వక మంచం కోళ్ల సంఘ''మొకటి అండగా లేకపో లేదు దాని సభ్యులు ఆయన్ని మినహాయించి నలుగురికి మించనూ మించరాదు. తగ్గనూ తగ్గరాదు దైవశాసనం....కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ అసలు చిరకాలంగా ఆయన్ని కాపాడుతూ వస్తుంది కూడా ఆ మంచంకోళ్ళ పటిష్టతే

తెల్ల దొరల హయాంలో నమ్మిన బంట్లుగా వ్యవహరించేసి, ఏనాడూ విశ్వాస ఘాతుకత్వా నికి తలపడక... విద్రోహక చర్యలకు తలపడిన

సెబాష్

స్వాతంత్ర సమరయోధుల్ని వొడు పుగా పట్టి దొరలకప్పగించి .. సదరు దొరలచే - ధీరులు ... ఉదాత్తులూ...

ప్రతిభాశాలురూ .... ఇత్యాది పొగడ్తల నందిపుచ్చేసుకుని ... నేటికీ నాటి మాటమీద నిఖరంగా నిలిచిపోయి దేశీయ పార్టీల యెడల చెడ్డ చిరాకును ప్రదర్శిస్తూ .. ఆ సంఘాధిపతిగా.. ఈ మానవుడు సాధిం చిన ఘన విజయాలని.. ఆయన అను చరు డెవడైనా పేర్కొనవలసి వచ్చినప్పుడు భారత ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా సాధిం చిన ఘనవిజయాలని....కాస్త ఒపిగ్గల కాంగ్రెసు భక్తుడు ఎవరైనా చెప్పగలదానికంటె అధమం నాలుగు రెట్లైనా ఉండవచ్చునన్న అంచనా అంత ఆక్షేపించదగింది కాకపోవచ్చు

''లేబర్ పేటల్లో ఉన్నత పాఠశాల లెందుకూ? .. అలగా జనంలోకి మనబోటి సంప్రదాయ కుటుంబీకుల పిల్లలు వెళ్ళడం ఏమంత క్షేమదాయకం?...

తెలివి మీరిపోయి మనల్నే ఎదురడగవచ్చే ఈ లేబర్ని అసలు....అదిసరే....డాబాలమీద

పన్నెక్కువ చేసి....లేబర్ పేటలకి పెట్టాలన్నంత దారుణమైన అన్యాయం మరొకటుంటుందా? వెయ్యి రూపాయలు ఉదార విరాళం ఇవ్వగల వాడి ఇంటికే పంపు ఇవ్వాలన్న 'ప్రపోజల్'కి ఆక్షేపణ తెలపడంలో అర్థం ఏమైనా ఉందా అసలు?

పూరిపాకలమీద పన్ను తీసి పారేస్తే పుర పాలన ఎలా సాగుతుందీ?....ఏదైనా సరే—ఒకర్నికొట్టి ఒకరికి పెట్టాలన్న అధర్మాన్ని అన్యాయాన్ని నేను మాత్రం సమర్థించలే'' నంటూ అవసరమైతే న్యాయస్థానానికి సైతం వీటి నీడ్వడానికి బద్ధకంకణుడైన. ..సద్ధర్మ పరుడైన ఉపపుర ప్రముఖాగ్రణి,పురప్రముఖాగ్రణికి చేదోడువాదోడుగా ఉంటూ ప్రజానీకానికి చేస్తున్న సేవ అద్వితీయం.. సాధించిన ఘన విజయాలు అపారం. ఈ నగ్నసత్యం ఒక మార్క్కి తెలియక పోలేదు....అయినా.... ఊహుఁ....మరి, చిన్నకార్లు ...కేప్స్టన్ ఊదు రొత్తులూ ... గ్లాస్కో పంచెలూ .... పాప్లిన్ షర్టులూ ...రిమ్‌లెస్ కళ్ళజోళ్ళూ....అన్నింటినీ మించి ఇంద్ర భవనాల్లో డీసెంటయిన డిన్నర్లూనూ....

ఈ విషయంలో ఆ మార్క్కి, ఆ అవకాశాలన్నీ జారవిడుచుకుని మళ్ళా డబ్బాలట్టుకు లేబర్ పేటల్లో నాటకాలాడమని సలహాయించడం....విజ్ఞతనిపించుకోదేమోనని వది లేస్తున్నా....

''ఇంట గెలిచి రచ్చ గెలువు. .దేశాన్ని చక్కదిద్దబోయే ముందు ఇంటిని చక్కదిద్దుకో—'' అనుభవం మీద బాగాఆలోచించిన మీదట మన పెద్దలని పోయిన పైమాటని న్యూనతపరచే అపరాధాని కేనాడూ ఒడికట్టలేదు మన పురప్రముఖాగ్రణి.

ఆయన అధ్వర్యాన సాగిపోతున్న సంస్థలలో ఏమైనా ఖాళీలొస్తే ముందు స్వకుటుంబంలో వానికి....దరిమిలాను స్వబలగంలో వానికి....అలాగే ఏమైనా ఇంక్రిమెంట్లు ఇప్పించవలసి వచ్చినా....ఈ స్వచ్ఛమైన పంథానే అవలంభించడం....మన సత్సంప్రదాయానికి విరుద్ధమని ఎవరైనా అనుకుంటే,అంతదారుణం మరొహటి ఉండబోదు.

అసలు మా ఊహానగరిలో మేధావులు.... అతిమేధావుల సంఖ్య అసంఖ్యాకం మార్క్సిజాన్ని తిరగ రాసేయగలిగినంత ప్రజ్ఞానిధులు మా నగరి రాజకీయరంగ ప్రవేశికులలో పెక్కుమంది ఉన్నారు

మిల్లులో పనిచేసే కార్మికుడు మొదలుకొని, బడిపిల్లలికి పాఠాలు ఒప్పిగ్గాచెప్పే బడిపంతులులగాయితూ .. తిని బేవార్సుగా తిరిగేసే రికామీ నరుకు వరకు సిద్ధాంతాలకి సానపట్టి మరీ జేబులో వేసుకుని రెడీగా ఉంటారు, వాగ్యుద్ధానికి అప్పుడప్పుడూ ముష్టియుద్ధంగాకూడా పరిణమించడం కద్దు మరీ ఇంత బొత్తిగా చైతన్యవంతమైన ప్రదేశం కనుకనే....అత్యుక్తులన దగినవి సర్వసామాన్యంగానే సంభవించిపోతూంటాయ్....ఇక ఉప్పు ధర విపరీతంగా పెరిగిపోతున్నందుకు ప్రజానీకం చెందుతున్న ఆందోళననీ సంపాదకులకు లేఖలద్వారా వ్యక్తపరచగల లేఖకులు మా నగరిలో కోకొల్లలు.

పత్రికలు పెట్టేసి వాటి పరువు ధారుణంగా సుతారంగా ఇట్టే పోగొట్టెయ్యగలిగిన ప్రతిభావంతులైన సంపాతక మహాశయులకి సైతం మా నగరిలో కొదువలేదు ఇన్ని సలక్షణాలతో అలరారుతూండే మా ఊహానగరిలో కుళాయి దిమ్మమీద మొదలుకుని.. చెత్తకుండీ మీద ఫలకు ఎవరో ఒక ప్రముఖుని పేరు చెక్కబడి ఉండటం మరొక విచిత్రం . పబ్లిక్ కట్టడానికి (అది రూపాయి విలువదైనా సరే) నగరి పాలనాధికారంలో ఉన్న పెద్దగారి పేరు ముచ్చటగా పెట్టడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ప్రజల కోసమే పుట్టి సదరు ప్రజల కోసరమే బ్రతుకుతున్న ఈ ప్రబుద్ధులు.. ప్రజాధనంతో కట్టబడ్డ ఆ కట్టడాలపై ఆ మాత్రం చొరవ తీసుకోడాన్ని .... నిరసించడం పెసిమిష్టులు చేసే పనని కొందరాప్టిమిస్టుల అభిప్రాయం.

ఇంతమంది అతిరథ మహారథులతోనూ.... మహా మేధావులతోనూ. . చిత్రవిచిత్ర వ్యక్తులతోనూ అలరారుతూండే మా నగరికి.. .అత్యా

(తరువాయి 48-వ పేజీలో)